www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -358 శుక్రవారం 21 మార్చి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

- లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత
- చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా
- అన్నయ్యకు అబినందనలు తెలిపిన పవన్ కళ్యాణ్



**హైదరాబాద్‌మార్చి20ప్రజావినికిడి:** ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది మిగతాది 2లో...

## బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

- రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు నటులపై కేసు
- 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు
- అరెస్టు భయంతో దేశం వదిలి పారిపోయిన యూట్యూబర్లు



హైదరాబాద్,మార్చి20ప్రజావినికిడి,( తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెలంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్పటికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మిగతా 2లో...



## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

### సూర్యాపేట సభలో కెటిఆర్

- విషప్రచారంతోనే బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు



**సూర్యాపేట,మార్చి20ప్రజావినికిడి:** ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మిగతాది 2లో...

# ఉద్యమం పేరుతో దోపిడీ చేసారు

> నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

### జాబ్ క్యాలెండర్‌తో పాటు..

### కారుణ్య నియామకాలు


- ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు
- నిరుద్యోగులను మోసం చేసినందుకే బిఆర్ఎస్ ఓటమి
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

హైదరాబాద్, **మార్చి20ప్రజావినికిడి:** సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ...కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. మిగతాది 2లో...



## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

### ఉదయం 9.30 నుంచి ప్రారంభం




**హైదరాబాద్,మార్చి20ప్రజావినికిడి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు

### ఎస్సీ వర్గీకరణపై మాట నిలబెట్టుకుంటున్నాం : అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ప్రకటన

#### ఏపీ అసెంబ్లీలో చర్చ - కీలక ప్రసంగం చేసిన సీఎం చంద్రబాబు



**అమరావతి,మార్చి20ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసే దిశగా సామాజిక న్యాయం కోసం తమ నిబద్ధతను నిరూపించుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో పేర్కొన్నారు. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిబా పూలే, ఎన్టీ రామారావు వంటి మహనీయులను స్మరించుకుంటూ ఎస్సీ వర్గీకరణను ముందుకు తీసుకువెళుతున్నామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనపై ఏపీ అసెంబ్లీలో చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సైతం ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను స్పష్టం చేశారని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సామాజిక న్యాయంలో భాగంగా ఎస్సీలకు వర్గీకరణ చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారని చంద్రబాబు వెల్లడించారు మిగతా 2లో...

## ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

### క్యాట్ ఆదేశాలపై 24 వరకు హైకోర్టు స్టే



హైదరాబాద్, **మార్చి20ప్రజావినికిడి:** ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి హైకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఏపీలో రిపోర్టు చేయాలంటూ డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులపై ఈనెల 24 వరకు స్టే విధించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్ క్యాట్‌ని ఆశ్రయించారు. మిగతా2లో...

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట


### జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత



2లో.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

### పలువురు మావోలు మరణించినట్లు సమాచారం



2లో.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

(మొదటి పేజీ తరువాయి)

యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది.. చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)– 'అవుట్ స్టాండింగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు గర్వంగా ఉందన్నారు. ఈ పురస్కారం చిరంజీవి కీర్తిని మరింత పెంచిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. సాధారణ మధ్యతరగతి ఎక్సైజ్ జ్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితం మొదలుపెట్టి.. స్వశక్తితో, కళామతల్లి దీవెనలతో మెగాస్టార్‌గా ఎదిగారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అభిమానులను అలరిస్తున్నారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. ఆయనకు తమ్ముడిగా పుట్టినందుకు ఎప్పుడూ గర్వంగా ఉంది. ఆయన్ని అన్నయ్యగా కంటే తండ్రి సమానుడిగా భావిస్తాను. నేను జీవితంలో ఏం చేయాలో తెలియక, అయోమయం లో ఉన్న పరిస్థితుల్లో నాకు మార్గం చూపించిన వ్యక్తి మా అన్నయ్య. నా జీవితానికి హీరో చిరంజీవి. తన సేవాగుణంతో ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారు. తాను ఎదగడమే కాకుండా తన కుటుంబంతో పాటు మరెంతోమంది ఎదుగుదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సాయం చేశారు ప్రతిభ ఉంటే ఎవరైనా ఏ రంగంలోనైనా రాణించవచ్చు అనడానికి ఉదాహరణగా నిలిచారు. చిరంజీవి సమాజానికి అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారం కూడా అందించింది. తనకు యూకే పార్లమెంట్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించిన వార్త నాకెంతో సంతోషాన్ని కలిగించింది. ఈసందర్భంగా చిరంజీవికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకొని మా అందరికీ మార్గదర్శిగా ఉండాలని కోరుకుంటు-న్నాను. ఆ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించిన యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందుమిశ్రాకు ప్రత్యేక ధన్యవాదాలు' అని పవన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఉద్యమం పేరుతో దోపిడీ చేసారు

(మొదటి పేజీ తరువాయి)

కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులోకోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ మూడింటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడింది.. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ.. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే.. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిందాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీనీ గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇక్కడున్న వారిలో చాలా మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు.. ఇలా రకరకాల పదవులు వచ్చాయి. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు.. ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుకు ముందడుగు

(మొదటి పేజీ తరువాయి)

చరిత్రలో కొన్ని కులాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడి ఉండటానికి గల కారణాలను విశ్లేషించిన అనంతరం, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటినా అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయన్న విషయం స్పష్టమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా కులాలు వెనుకబడిన వర్గాలుగా అనిపిస్తే వర్గీకరణ చేయొచ్చని సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి వర్గీకరణకు కట్టుబడి ఉంటుందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. బుడగ జంగాల సమస్యను పరిష్కరించడానికి ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపి, కేంద్రం ఆమోదం తెలిపిన తర్వాత వారిని ఎస్సీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

జిల్లా వారీగా కేటగరైజేషన్ తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026లో జరగబోయే జనాభా లెక్కల సేకరణ తర్వాత ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాయని పేర్కొన్నారు.

వ.ఈ సందర్భంగా కుల వివక్షత నిర్మూలనకు తెలుగుదేశం ప్రభుత్వం చేసిన కృషిని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి అనేక జీవోలు జారీ చేశామని, ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చూశామని తెలిపారు.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సామాజిక న్యాయం కోసం ఎన్టీ రామారావు చేసిన కృషిని స్మరించుకున్నారు. బాలయ్యోగిని లోక్‌సభ స్పీకర్‌గా, ప్రతిభా భారతిని అసెంబ్లీ స్పీకర్‌గా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని ఆయన అన్నారు. కాకి మాధవరావును చీఫ్ సెక్రటరీగా నియమించామని గుర్తు చేశారు.రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్, అబ్దుల్ కలాంలను ఎన్నుకోవడంలో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషించిందని చంద్రబాబు అన్నారు. ఎన్డీఏ కూటమి సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులోనూ ఈ దిశగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.తూర్పు కాపులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్న సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జనసేన, బీజేపీలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో పి-ఫోర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా సమాజంలో పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు కాల్పుల మోత

## పలువురు మావోలు మరణించినట్లు సమాచారం

**రాయపూర్,మార్చి20(ప్రజావినికిడి:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మరోసారి కాల్పులతో దద్దరిల్లుతోంది. గురువారం బీజాపుర్-దంతెవాడ సరిహద్దులో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో పలువురు మావోయిస్టులు మృతి చెందారని సమాచారం. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న దట్టమైన అడవుల్లో భద్రతా బలగాలు నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఇందులో భాగంగా జిల్లాల నుంచి సంయుక్త బలగాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు- పోలీసులు వర్గాలు తెలిపాయి. బీజాపుర్ జిల్లాలోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నారని సమాచారం అందడంతో బలగాలను పంపినట్లు- ఎస్పీ జితేంద్రయాదవ్ వెల్లడించారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. మరోవైపు నారాయణపూర్ జిల్లాలో ఐఈడీ పేలడంతో సిబ్బందిలో ఒకరు గాయపడ్డారు.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ పై పోలీసులు సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు.కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పండు, ఇమ్రాన్‌ఖాన్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉన్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవారం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్ కి పారిపోయారని ప్రచారం జరుగుతోంది.

# ఐపిఎస్ అభిషేక్ మహంతికి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

స్టే ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్.. డీవోపీటీ-, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణ వాయిదా వేసింది. డీఓపీటీ- ఉత్తర్వుల మేరకు ఈనెల 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉండగా.. అభిషేక్ మహంతి హైకోర్టును ఆశ్రయించారు. డీఓపీటీ ఉత్తర్వులపై క్యాట్ స్టే ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటాయించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తెలంగాణకు చెందిన అభిషేక్ మహంతిని నిబంధనలకు విరుద్ధంగా ఏపీకి కేటాయించారని ఆయన వాదించారు. గతంలో ఈ కేటాయింపులపై డీఓపీటీకి హైకోర్టు ధర్మాసనం ఆదేశాలు జారీ చేసిందని, అఖిల భారత సర్వీసు అధికారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని మళ్లీ కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు- తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు అభిషేక్ మహంతి తన స్థానికతతో పాటు-... సర్వీసు వివరాలన్నీ డీఓపీటీ-కి సమర్పించారని, వీటిని పరిగణనలోకి తీసుకోకుండా మళ్లీ ఏపీకే కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పిటీ-షనర్ వాదనలు విన్న హైకోర్టు డీఓపీటీ-తో పాటు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు నోటీ-సులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

## ఉదయం 9.30 నుంచి ప్రారంభం

**మార్చి20(ప్రజావినికిడి:**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు.సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

# బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

## జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత

**హైదరాబాద్,మార్చి20(ప్రజావినికిడి:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లేవన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరఫున న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూరిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యానించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## సంస్కార్ స్కూల్ 12వ వార్షికోత్సవం లో పాల్గొన్న పల్లికొండ శ్రీనివాస్ గుప్తా గుండయ్య



ప్రజావినికిడి,(నిర్మల్):
నిర్మల్ జిల్లా బైంసాలోని సంస్కార్ స్కూల్ 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆత్మీయ సోదరుడు సంస్కార్ స్కూల్ కరస్పాండెంట్ బైంసా పరువాజీ ప్రకాష్ ఆధ్వర్యంలో సంస్కార్ స్కూల్ 12వ వార్షికోత్సవం శుభ సందర్భంగా పల్లికొండ శ్రీనివాస్ గుప్తాను చిరు సన్మానంతో సత్కరించారు.ఈ సందర్భంగా గుండయ్య శ్రీనివాస్ మాట్లాడుతూ, సంస్కార్ స్కూల్ యాజమాన్యానికి 12వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,సంస్కార్ స్కూల్ విద్యార్థులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధన చేస్తుందన్నారు.ఈ12 సంవత్సరాలలో ఎంతోమందిని ఉన్నత విద్యార్థులుగా తీర్చిదిద్దిన స్కూలు యాజమాన్యాన్ని కొనియాడారు.సంస్కార్ స్కూలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యంతో పాటు,ఉపాధ్యాయ ఉపాధ్యాయనీలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీ ఆమోదం హర్షణీయం

### :నరేందర్ నేత



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బిసి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం హర్షణీయమని హయత్ నగర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు పన్నం నరేందర్ నేత అన్నారు.ప్రభుత్వం బిసిల కులగణన చేసి రిజర్వేషన్లు బిల్లు ద్వారా ఎన్నో ఏళ్ల వెనుకబడిన తరగతుల కళను సాకారం అయ్యేటట్లు చేయడం సంతోషకరమన్నారు. రానున్న ఎన్నికల్లో చట్ట సభల్లో బిసిలకు అవకాశం కల్పించాలని అన్నారు.రాష్ట్ర శాసన సభల్లో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.బిసిలకు విద్యా, ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా అందరికి సమాన అవకాశాలు కల్పించాలని నరేందర్ నేత అన్నారు.

## ఎంపీ ఈటెలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### :అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం ఆధ్వర్యంలో షామీర్ పేట్ నివాసములోమల్కాజ్ గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ ని వారి జన్మదినం సందర్భంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో అఖిలభారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి యూత్ అధ్యక్షులు కౌలే అభిషేక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పరీక్షలు హ్యాపీగా రాయండి..


### పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థిని విద్యార్థులకు..ఆల్ ది బెస్ట్..

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండ పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత పొందాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ అని చెప్పారు.చాలా మంది విద్యార్థులు ఒత్తిడికి ఆందోళన కు గురికావద్దన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షలకు ముందు రోజు త్వరగా పడుకొని త్వరగా లేవాలని సూచించారు. అనవసరమైన మెటీరియల్ చదవవద్దని సూచించారు.టీచర్స్ సూచించిన విధంగా విద్యార్థులు నడుచుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రానికి వెళ్లే సమయంలో హాల్ టికెట్,పెన్నులు,పరీక్షా ప్యాడ్ ఎండలు ఎక్కువగా ఉన్నందువల్ల వాటర్ బాటిల్ వెంట తీసుకెళ్లాలని సూచించారు.

## కోలువుల పండగల క్రమంలో భాగంగా నియామక పత్రాలు అందజేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..




ప్రజావినికిడి,(హైదరాబాద్):
హైదరాబాద్ రవీంద్రభారతిలో కొలువుల పండుగ కార్యక్రమంలో వివిధ పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రోగుల సహాయకులకు అన్నదానం..

ప్రజావినికిడి, (నాంపల్లి): అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 600 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. టీఎన్జీవోస్ యూనియన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్,అసోసియేట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్,ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర, సభ్యుడు ముఖీమ్ ఖురేషి,క్యాన్సర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షుడు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు సయ్యద్ వసీం అమీర్, సయ్యద్ రిజ్వాన్, ఏపీఆర్ఓ.మహ్మద్ వహీద్,మహ్మద్ హబీబ్ చావుష్, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో వారి దివంగత తల్లిదండ్రుల స్మారకార్థం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,తన కుటుంబ సభ్యులు,స్నేహితులు, తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు డాక్టర్ ముజీబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎల్ ఓ సి లు అందచేసిన చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
సీఎంఆర్ఎఫ్ చెక్కులు అదేవిధంగా ఎల్ ఓ సి లను అందచేసిన చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.షాద్ నగర్ లోని నందిగామ మండలనికి చెందిన పత్లవత్ మోహన్,మహమ్మద్ అమీర్,క్యమ చరణ్ తేజ,ఫరూకనగర్ మండలనికి చెందిన అనిమి పద్మమ్మ ,నక్కల సుధాకర్ గౌడ్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సీఎంఆర్ఎప్ చెక్కులు అందచేశారు,అలాగే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరికల మండలనికి చెందిన జి.శివ కుమార్, కొల్లాపూర్ మండలనికి చెందిన కె. మశమ్మ,మూసాపేట్ మండలనికి చెందిన కె. భీమ్ సాగర్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఎల్ ఓ సి లు అందచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,కౌన్సిలర్ బచ్చలి నర్సిమ,మాజీ సర్పంచులు, నాయకులు,రాంరెడ్డి, వెంకట్ రెడ్డి పట్వారి శ్రావణ్,కుమార్, సుదర్శన్ గౌడ్,ఉప సర్పంచ్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## జంతువులకు పక్షులకు త్రాగునీటి కుళ్ళయిలు ఎర్పాటు :కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):
కొత్తపేట డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కాలనీలలో విదికుక్కలకు జంతువులకు పక్షులకు త్రాగునీటి కుళ్ళయిలు ఎర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ గురువారం రోజు న్యూ నాగోల్ కాలనీ రోడ్ నెంబర్ 10లో జిహెచ్ఎంసి సిబ్బందులతో కలిసి నీటి కుళ్ళయిలు ప్రారంభించారు.మొత్తం డివిజన్ పరిధిలోని కాలనీలలో ఒక 50 నీటి కుళ్ళయిలు ఎర్పాటు చేస్తున్నటు వారు తెలిపారు, విపరీతమైన ఎండలు వుండటంతో మూగా జీవలకు త్రాగడానికి నీటి కుళ్ళాయిలు ఎర్పాటు చేస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. వారితో పాటు డాగ్స్ టీం సూపర్వైజర్ సాయి,నాయకులు జంగా రెడ్డి,సుందర్ నారాయణ,కొత్త తిరుమల,వెంకట్ రెడ్డి, తోట మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

### కార్పొరేటర్ పవన్ కుమార్.. బీజేపీ నాయకులు..



ప్రజావినికిడి,(క్రొత్తపేట):
ప్రజా నాయకుడు, పేదల పెన్నిధి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన రోజు సందర్భంగా గురువారం రోజు షామీర్ పేటలోని వారి ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గంగన్నగూడలో శ్రీ వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు..

### ప్రథమ వార్షికోత్సవాలలో పాల్గొన్న:ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. హాజరైన మండల ప్రజాప్రతినిధులు నాయకులు..





ప్రజావినికిడి,(కొందుర్గు):
రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం గంగన్న గూడా గ్రామంలో జరుగుతున్నటువంటి శ్రీ వీరాంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీనవీన్ రెడ్డి హాజరయ్యారు.పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకుని ప్రజలందరిపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపిపి రాజేష్ పటేల్,పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి,చౌదరి గూడ మాజీ జెడ్పీటిసి స్వరుపారాములు జెడ్పీటిసి తనయుడు రామక్రిష్ణ కొందరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మరియు నాయకులు ప్రేమ్ కుమార్,యాదయ్య, జనార్దన్ గౌడ్,కారుకొండ యాదగిరి, గోపాల్ రెడ్డి, బాల్ రాజు,దర్గ రామచేంద్రయ్య, విజయ్,లింగం గౌడ్,వేణు, నర్సిమ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

### మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు

### తెలంగాణ ఖ్యతి..పర్యాటకానికి మహర్దశ

### ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి

హైదరాబాద్,మార్చి20ప్రజావినికిడి:
హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి



కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ–జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు.

# ఉగాదికి పేదలకు సన్న బియ్యం..

## లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం..

ప్రజావినికిడి,(హైదరాబాద్):
పేదలకు రేషన్‌కార్డులపై సన్న బియ్యం పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండగ రోజు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలంగాణవ్యాప్తంగా అన్ని రేషన్‌షాపుల్లో దొడ్డు బియ్యానికి బదులుగా సన్నబియ్యం ఇచ్చేందుకు పౌరసరఫరాలశాఖ ఏర్పాట్లు చేస్తోంది. రేషన్‌కార్డుల్లో లబ్ధిదారుల సంఖ్యను బట్టి ఒక్కొక్కరికీ 6 కిలోల సన్నబియ్యం ఇవ్వనున్నారు.



**గోదాముల్లో సిద్ధంగా 8 లక్షల టన్నులు!**

వానాకాలం సీజన్ నుంచి సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తోంది. ఇలా వచ్చిన వడ్లను రైస్‌మిల్లుల్లో మరాడించగా 8 లక్షల టన్నుల సన్నబియ్యం వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాల సమాచారం. ఇవి జిల్లాల్లోని గోదాముల్లో ఉన్నాయి. అక్కణ్నుంచి మండల స్థాయి స్టాక్ పాయింట్లకు..తర్వాత రేషన్ దుకాణాలకు బియ్యం చేరనున్నాయి. మిల్లుల్లో మరాడిస్తున్న వడ్లతో వచ్చే సన్నబియ్యం మరో 4 నెలలకు సరిపోతాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 91,19,268 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందులో లబ్ధిదారులు 2,82,77,859 మంది ఉన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో నెరవేరిన లబ్ధిదారుల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కల..






ప్రజావినికిడి,(శంషాబాద్):
శంషాబాద్ మండలంలోని అమిదుల్లా నగర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ని కిస్మత్పూర్ లో నిర్మాణం పూర్తయి లబ్ధిదారుల కేటాయింపు జరిగిన నేటికీ వారికి ఇండ్లకు సంబంధించిన పట్టాలు జారీ చేయకపోవడంతో వారు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దృష్టికి తేవడంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి వారి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించి అమిదుల్లా నగర్లోని 20 మందికి,కిస్మాతపూర్ లోని 49 మందికి లబ్ధిదారులకు పట్టాలు, వారి ఇంటి తాళాలు జారీ చేయించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ,ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని ఎమ్మెల్యే పుణ్యమా అని మాకు సొంత ఇంటి లోకి ప్రవేశిస్తున్నామని సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డిఓ వెంకటరెడ్డి,శంషాబాద్ గండిపేట్ మండలాల తాసిల్దారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిజెపి,కాంగ్రెస్ కార్పొరేటర్ల తీరు మారాలి

## :ఎల్బీనగర్ నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు...



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
నిన్న బీజేపీ కార్పొరేటర్లు ఒక సమావేశంలో మాట్లాడుతూ,మేము మంజూరు చేసిన నిధులు తీసుకొచ్చిన సుధీర్ రెడ్డి మంజూరు చేశారని అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు.అయితే బీజేపీ అలాగే కాంగ్రెస్ కార్పొరేటర్లకు ఒక విషయం తెలియజేయాలని అనుకుంటున్నాము.దానిలో భాగంగా గత అయిదు,ఆరు సంవత్సరాల కాలంలో సుధీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి కార్యక్రమంలో డివిజన్ల వారిగా అందరి కార్పొరేటర్లను పిలవడం జరిగింది.అందులో ఇద్దరు,ముగ్గురు కార్పొరేటర్లు అతి తెలివిగా వారికి సమాచారం ఇచ్చిన రాకపోగా మరుసటి రోజు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాకు సమాచారం ఇవ్వలేదని అబద్ధాలు మాట్లాడి మళ్ళీ శంకుస్థాపన చేయడానికి పోతే మా కార్యకర్తలు అడ్డుకోవడం జరిగింది.గతంలో శంకుస్థాపన చేసిన పనులకు మళ్ళీ ఎలా చేస్తారని అడ్డుకోవడం జరిగింది.ఈ దద్దమ్మలకు తెలవాల్సింది ఏమిటంటే ఎవరు అభివృద్ధి కోసం నిధులు తేవాలంటే జీ.హెచ్.ఏం.సీ.నిధులు నుంచే రావాలనే విషయం తెలియని సన్యాసులు వీళ్ళు.ఇప్పుడు ఏం.పీ. నిధులు తేవాలన్న జీ.హెచ్.ఏం.సీ.నిధులు నుంచే తేవాలి.జీ.హెచ్.ఏం.సీ.నిధులు కేవలం కార్పొరేటర్లకు సొంతం కాదు.ఏం.పీ.లకు మరియు ఎమ్మెల్యేలకు మరియు కార్పొరేటర్లకు సొంతం అవుతుంది.కానీ ఇట్టి జీ.హెచ్.ఏం.సీ.నిధులు రాబట్టే విషయంలో ప్రతిరోజు అధికారులతో మాట్లాడుతూ,వారి సమయం కోసం వేచిచూస్తూ నిధులు తెచ్చేవాడు గొప్పవాడు అవుతారు.గత ఆరు సంవత్సరాల కాలంలో అనేక నిధులు తీసుకొచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగింది.దానికి సంబంధించిన ఫోటోలు,వార్త పత్రికలతో మేము ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తాం.దాదాపు 80 నుంచి 90% వరకు మీ కార్పొరేటర్లు వచ్చి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనలేదా? ఒక పది శాతం మీ కుటిల రాజకీయంతో పిలిచిన రాకపోగా మరుసటి రోజు వస్తే మా కార్యకర్తలు అడ్డుకోవడం జరిగింది.ఆ సందర్భంగా గొడవలు అయ్యాయి తప్ప సుధీర్ రెడ్డి వారి కార్యకర్తలు ఎప్పుడు దౌర్జన్యం చేయలేదు.అంతెందుకు మొన్నటికి మొన్న నీ నోటితో నువ్వే అన్నావు కదా.జీ.హెచ్.ఏం.సీ.అధికారి స్వప్న ఫోన్ చేసి వేటకారంగా మాట్లాడింది అని అన్నావు.ప్రతిరోజు మీతో మాట్లాడే జీ.హెచ్.ఏం.సీ.అధికారులు ఎక్కడయిన వేటకారంగా మాట్లాడుతారా.నీ కుటిల రాజకీయ బుద్ధితోటి రాకపోగా రాబోయే జి.హెచ్.ఎం.సి.ఎన్నికల్లో లబ్ధిపొందాలని నేపంతో నీవు ఇప్పుడు తెరపైకి ప్రోటోకాల్ అనే వివాదాన్ని లేవనెత్తడం జరుగుతుంది.ఒరేయ్ సన్నసుల్లారా.మీ నిధులు మీవి.మా నీదులు మావి అంటావు.జి.హెచ్.ఎం.సి.నందు అందరికీ కలిపి నిధులు ఉంటాయి.ఒరేయ్ తెలివి లేని దద్దమ్మల్లారా నియోజకవర్గానికి ఇన్చార్జి మంత్రి,ఎంపీ వచ్చి శంకుస్థాపన చేయాలంటే దాదాపు ఒకటి లేదా రెండు కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు ఉంటే వాళ్ళు వచ్చి శంకుస్థాపనలకు పిలవడం జరుగుతుంది.కానీ 30 లక్షలు 40 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ ఉంటే సరిపోతుందన్న విషయం తెలవదు.దానిలో భాగంగా కొన్ని ఉదాహరణలు మీ ముందుకు తీసుకురావడం జరుగుతుంది.ముఖ్యంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టకు సంబంధించి దాదాపు 5 కోట్ల రూపాయలు హెచ్.ఎం.డి.ఏ.నుంచి మంజూరు చేయడం జరిగింది.దానిలో భాగంగా వీరన్నగుట్ట చుట్టూ కంపౌండ్ వాల్ కోసం శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ పాల్గొనలేదా?అలాగే బాలాజీ నగర్ కాలనీ నందు కూడా హెచ్.ఎం.డి.ఏ.నిధులతో చేపట్టే పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో మీరు పాల్గొనలేదా? ఇట్టి నిధులకు మీకు ఏమైనా సంబంధం ఉందా? అయినా సుధీర్ రెడ్డి మిమ్మల్ని అట్టి కార్యక్రమానికి పిలవడం జరిగింది.అలాగే డ్రైనేజీ విభాగానికి సంబంధించి వాటర్ వర్క్స్ విభాగాలకు సంబంధించి విభాగాలు వేరువేరుగా ఉన్నా మీకు సంబంధం లేకుండా మేము మిమ్మల్ని శంకుస్థాపన కార్యక్రమలకు పిలవడం జరిగింది.ఇప్పుడు ఉన్న కార్పొరేటర్లకు మీకు ఒక ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నాం.మీ నిధులు మీవే మా నిధులు మావే అన్నారు కదా?అట్టి మాట మీద నిలబెడతారా? ఇప్పటినుంచి మీ నిధులు మీరు శంకుస్థాపన చేసుకోండి.మా నిధులు మేము శంకుస్థాపన చేసుకుంటాం.ఇటి మాట మీద నిలబడతారా? ఇప్పటినుంచి మేము మిమ్మల్ని పిలవం.మీరు మమ్మల్ని పిలవకండి.రెండు నెలల పాటు సుధీర్ రెడ్డి అనారోగ్యానికి గురై నియోజవర్గానికి రాకుంటే మీరు జోనల్ ఆఫీస్ కి వెళ్లి డమ్మీ ప్రొసీడింగ్ ఆర్డర్లు తీసుకొచ్చి మేమే నిధులు తెచ్చాము,మేమే నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోలేదా? గతంలో ఇట్టి ప్రొసిడింగ్ ఆర్డర్లు ఎక్కడ లేవు.ఇప్పుడు కొత్తగా సృష్టించారు. ఇప్పటినుంచి ప్రొసిడింగ్ ఆర్డర్లు మా పేరు మీద కూడా తెచ్చుకుంటాం.ఇగ చూసుకుందాం.అరె దద్దమ్మల్లారా ఇదే ఆక్సిజన్ పార్కు దాదాపు 16 నెలల క్రితం పూర్తి అయింది.దానిమీద కాంగ్రెస్ నాయకులను ఎందుకు ప్రశ్నించడం లేదు.అలాగే బాలాజీ నగర్ నందు పూర్తయిన పార్క్ విషయంలో కాంగ్రెస్ నాయకులను ఎందుకు అడగడం లేదు.అలాగే వీరన్నగుట్ట నందు ఆగిపోయిన కంపౌండ్ వాల్ పనుల విషయం ఎందుకు కాంగ్రెసు నాయకులను అడగడం లేదు.అలాగే సాహెబ్ నగర్ త్రిముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నందు దాదాపు 5 కోట్ల రూపాయల వ్యయంతో హెచ్.ఎం.డి.ఏ.నిధులతో నిర్మించే పనుల కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా? అలాగే బి.ఎన్.రెడ్డి.నగర్ పార్కు నందు నిర్మించే పార్కు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా? అలాగే ఉమెన్ థీమ్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా?అలాగే వనస్థలిపురం ఫేస్.4 స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పాల్గొనలేదా?అలాగే జయకృష్ణ ఎంక్లేవ్ నందు నూతన స్విమ్మింగ్ పూల్ శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిలవలేదా?ఇవన్నీ కూడా జి.హెచ్.ఎం.సి.కు సంబంధించిన నిధులు కావు.అలాగే నియోజకవర్గం పరిధిలో ఫ్లైఓవర్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిమ్మల్ని కూడా పిలిచామ లేదా?ఇలా వందల ఉదాహరణాలు మేము చెప్పగలుగుతాం.మరి వీటన్నిటికి ఎందుకు మీరు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇప్పుడు మీకు గుర్తుకొస్తున్నాయా? మా నిధులు మావి.మీ నిధులు మీవని.సుధీర్ రెడ్డి కి సంస్కారం ఉంది కాబట్టి అట్టి నిధుల విషయంలో మీ ప్రమేయం లేకున్న మీకు ఒక గౌరవం ఉండాలని వారు మంచి మనసుతో ఆలోచించి అట్టి కార్యక్రమానికి మిమ్మల్ని పిలవడం జరిగింది.మీరు అవినీతిలో కూరుకుపోయి ఒక కార్పొరేటర్ కు రోజుకు 20,000 లేనిది నిద్రపట్టదు.మరొక్క కార్పొరేటర్ ఇద్దరి మధ్య వివాదం ఉంటే అందులో దూరి ఇరు పక్షాలను భయపెట్టి గుడి పేరు చెప్పి గుడి పేరు మీద వసూళ్ళు చేసే నాయకుడు ఒకడు.మరొక్క నాయకుడు చీమకు తెలవకుంట స్వాహా చేసే నాయకుడు.పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగుతుంది.కానీ అట్టి పిల్లి పాలు తాగే విషయం అందరికి తెలుసు.ఇవన్నీ అన్యాయాలను అరికట్టి ప్రజలను మీ బారిన పడకుండా రక్షించే ప్రయత్నం సుధీర్ రెడ్డి చేస్తుంటే అది మీకు నచ్చక సుధీర్ రెడ్డి మీద కోపం పెట్టుకొని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు.నియోజకవర్గ పరిధిలో దాదాపు 15 హెచ్.ఎం.డి.ఏ.పార్కులు సుధీర్ రెడ్డి తీసుకురావడం జరిగింది.సుధీర్ రెడ్డి వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి నిధులు తీసుకురావడం జరిగింది.మిమ్మల్ని ఒకటే ఒక సూటి ప్రశ్న అడుగుతున్న ఇట్టి కార్యక్రమానికి మిమ్మల్ని పిలవలేదా? మిమ్మల్ని భాగస్వామి చేయలేదా? అప్పుడే సుధీర్ రెడ్డి ఆలోచించి ఇట్టి నిధులు నేనే తెచ్చాను వీరిని ఎందుకు పిలిచేది అని అహంకారనికి పోకుండా మిమ్మల్ని పిలవడం జరిగింది.అది జి.హెచ్.ఎం.సి.కు సంబంధం లేదు కదా.మరి మిమ్మల్ని ఎందుకు పిలిచామో ఆలోచించుకోండి. మీ యొక్క అవినీతి బండారాలు ఎక్కడ బయటపడతాయో అని సుధీర్ రెడ్డి మీద అనేక రకాలుగా సామాజిక వర్గాలను ప్రేరేపించి ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.ఇప్పుడు బీజేపీ మరియు కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయి ఒకటే ఒక ఉదాహరణ. ఆక్సిజన్ పార్కు గురించి ఎందుకు కాంగ్రెస్ నాయకుల మీద ఒత్తిడి తేవడం లేదు.కాంగ్రెస్ వారిని ఒక్క మాట కూడా అనడం లేదు.ఇవన్నీ కాంగ్రెస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై మీ ఇద్దరి హనీమూన్ మధ్యలో ప్రజలను అనేక రకాలుగా తప్పుదోవ పట్టిస్తున్నారు.వీటిపై ప్రజలే స్పందిస్తారు.మీరు మాపై పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం.ఏది ఏమైనా సరే అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు.అలాగా ఇదే జిల్లా కొత్త అధ్యక్షుడు అని చెప్పుకునే నాయకుడు ఎన్జీవోస్ కాలనీ విషయంలో కాంగ్రెస్ నాయకులు మధుయాష్కీ కి ఇంటికి వెళ్లి ఫిర్యాదు చేసిన ఒక మాట వాస్తవం కాదా? తు చిల్లర బతుకులు..అలాగే చంపపేట్ కార్పొరేటర్ వంగ మధుసూధన్ రెడ్డితన కొడుకు వివాహం నేపథ్యంలో ఫంక్షన్ హాల్ విషయం కోసం రెండు నెలలు మధుయాష్కీ ఇంటికి తిరిగిన మాట వాస్తవం కాదా?తూ నీ చిల్లర బతుకులు.ఇది ఒక బతుకేనా.దేవుని పేరు మీద డబ్బులు సంపాదించి ఇప్పుడు జైశ్రీరాం అని అంటారు.జైశ్రీరాం అనే అధికారం నీకు లేదు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా రాజశేఖర్ రెడ్డి,సాగర్ రెడ్డి,పద్మ నాయక్,సామ తిరుమల రెడ్డి,జిన్నారం విఠల్ రెడ్డి,నాయకులు చెరుకు ప్రశాంత్ గౌడ్,శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా, రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులు అర్పించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కేశంపేట మండల

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం..

**బీసీలకు 42% రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో బిల్లులకు ఆమోదం తెలపడం హర్షనియం చారిత్రాత్మకం - కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి..**





ప్రజావినికిడి,(కేశంపేట): కేశంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇది ప్రజలకు న్యాయం చేసే బడ్జెట్ కాదు..

## రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టే దారుణ బడ్జెట్..

## బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
తెలంగాణ ప్రజల ఆశలను వమ్ము చేస్తూ,రుణభారాన్ని పెంచుతూ,అభివృద్ధికి దూరంగా ఉన్న బడ్జెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ బడ్జెట్ తెలంగాణను సంక్షోభంలోకి నెట్టే ఒక ప్రమాదకరమైన బడ్జెట్ రూ.3.04 లక్షల కోట్ల బడ్జెట్‌లో చాలా భాగం అప్పుల ద్వారా నింపబడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ ధోరణి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టుతోంది. గత ప్రభుత్వాల తరహాలోనే సంక్షేమ హామీలు పేరుతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు. రుణమాఫీ గురించి ఎలాంటి స్పష్టత లేదు. వ్యవసాయానికి సరైన కేటాయింపులు లేకపోవడం, పెట్టుబడి సహాయం తగ్గిపోవడం రైతులను తీవ్రంగా నిరాశపరిచింది. మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్‌కు తక్కువ నిధులు కేటాయించారు.స్మార్ట్ సిటీ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కోసం సరైన ప్రణాళిక ఉద్యోగుల వేతన పెంపుపై స్పష్టత లేదు. రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం గాలికొదిలేశారు.

# రెండు రోజుల పాటు తెలంగాణలో వర్షాలు

**మార్చి20ప్రజావినికిడి:**
ద్రోణి కారణంగా రాగల రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన కూడా పడే అవకాశం ఉందని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ద్రోణి ప్రభావం వల్ల రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రెండు డిగ్రీల వరకు తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.-ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు : వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురందించింది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు వడగండ్ల వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లుగా పేర్కొన్నారు. ద్రోణి ప్రభావం కారణంగా ఉష్ణోగ్రతలు ఒకటి, రెండు డిగ్రీలు తగ్గే అవకాశం ఉందని వివరించారు. తెలంగాణకు వడగండ్ల వాన సూచన : తెలంగాణలో గత కొద్దిరోజులుగా భానుడు ప్రతాపం చూపించగా శుక్ర, శనివారాల్లో మాత్రం ఎండలు కాస్త తగ్గుముఖం పట్టనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో రానున్న రెండు రోజులపాటు వర్షాలు కురవనున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# 2025 మార్చి నెలలో 12 కొత్త షోరూమ్‌లను

# ప్రారంభించబోతున్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్..

## 13 దేశాలలో 391 షోరూమ్‌లకు విస్తరిస్తున్న మలబార్ గ్లోబల్ నెట్‌వర్క్..


**ప్రజావినికిడి,హైదరాబాద్:**
ప్రపంచంలోనే 6వ అతిపెద్ద ఆభరణాల వ్యాపార సంస్థగా స్థానం సంపాదించి, ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, భారతదేశంలో తమ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి,2025 మార్చి నెలలో 12 కొత్త షోరూమ్‌లను ప్రారంభించబోతుంది. ఈ తాజా విస్తరణతో విశ్వవ్యాప్తంగా మొత్తం మలబార్ షోరూమ్‌ల సంఖ్య 13 దేశాలలో 391 షోరూమ్‌లకు పెరుగుతుంది భారతదేశ వ్యాప్తంగా 19 రాష్ట్రాలలో మలబార్ తమ ఉనికిని చాటుకుంటుంది. ముంబైలోని పన్వెల్, పూణేలోని సింహగడ్ రోడ్,ఒడిశాలోని బ్రహ్మపూర్ సౌభాగ్య నగర్, జార?ండ్‌లోని ధన్‌బాద్, కర్ణాటకలోని హొస్పేట్, నాగర్‌భావి చిత్రదుర్గ, ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల,అమలాపురం, మచిలీపట్నం,ఉత్తర్ ప్రదేశ్ లోని వారణాసి ప్రాంతాల్లో ఈ కొత్త షోరూమ్‌లు ప్రారంభించబడుతున్నాయి. మలబార్ గ్రూప్ కొత్త విస్తరణలో భాగంగా రూ.600 కోట్లు పెట్టుబడిపెట్టగా,ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ హోదాల్లో 406 మంది ఉద్యోగులను నియమించుకుంది. 2025 సంవత్సరంలో కొత్తగా 60 మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ షోరూమ్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది.ఈ విస్తరణతో ప్రపంచవ్యాప్తంగా తమ ఉనికి మరింత బలోపేతం అవుతుంది.ఈ విస్తరణలో భాగంగా 2025 ఏప్రిల్ నెలలో, మిడిల్ ఈస్ట్,యూకే మరియు కెనడా దేశాలలో మలబార్ గ్రూప్ 5 కొత్త షోరూమ్‌లను ప్రారంభించబోతుంది. ప్రముఖ నటుడు మలబార్ బ్రాండ్ అంబాసిడర్ జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి వినియోగదారుల అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్.మలబార్ బ్రాండ్‌ను బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపారిగా ఈ ప్రచారం హైలైట్ చేస్తుంది.మలబార్ పాటిస్తున్న స్థిరమైన వ్యాపార పద్ధతుల గురించి, ప్రామాణికమైన హాల్‌మార్క్ చేసిన ఆభరణాలు ధృవీకరించబడిన సహజ వజ్రాల పట్ల మలబార్ యొక్క నిబద్ధతను నొక్కి వక్కాణిస్తుంది.
మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ విస్తరణ గురించి మలబార్ గ్రూప్ చైర్మన్ శ్రీ ఎంపీ అహ్మద్ మాట్లాడుతూ, "ప్రపంచ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ ఉనికిని విస్తరించడం ద్వారా ఎక్కువ మంది వినియోగదారులకు నాణ్యతతో కూడిన పారదర్శక వ్యాపార పద్ధతులను అందించడం వంటి విస్తృత దృక్పథంతో మా విస్తరణ ప్రణాళిక అనుసంధానించబడింది.నైతిక వ్యాపార పద్ధతులు బాధ్యతాయుతమైన సోర్సింగ్ వంటి మా కీలకమైన విలువలకు మేము ఎల్లప్పుడూ బలంగా కట్టుబడి ఉన్నాము. మేము అభివృద్ధి చెందుతూ, కొత్త మార్కెట్లలోకి ప్రవేశిస్తూ,ఒక్కొక షోరూమ్ ప్రారంభిస్తున్నప్పుడు, ప్రపంచంలోని నంబర్ వన్ ఆభరణాల వ్యాపార సంస్థగా లగ్జరీ బ్రాండ్‌గా మారాలనే మా దృక్పథాన్ని సాకారం చేసుకోవడానికి ఒక్కొక్క అడుగు చేరువవుతున్నామని ప్రగాఢంగా నమ్ముతున్నాము. ప్రపంచ మార్కెట్లో వ్యాప్తి చెందుతూ మా పరిధిని విస్తృతం చేయడమే కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మా కస్టమర్లకు శ్రేష్ఠత,సమగ్రత అసమానమైన లగ్జరీని అందించే విశ్వసనీయ బ్రాండ్‌గా మా స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాము.అన్ని మలబార్ షోరూమ్‌లు,విభిన్నమైన సాంప్రదాయ సమకాలీన ఆభరణాల సేకరణలను విస్తృత శ్రేణిలో అందించడమే కాకుండా,ప్రతి వ్యక్తికి తగిన ప్రాధాన్యతతో కూడిన షాపింగ్ అనుభూతిని అందిస్తాయి,అత్యంత నైపుణ్యంతో కూడిన వినియోగదారుల సేవలు అందించడంలో ఎల్లప్పుడూ అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి.
ఆభరణాల తయారీ కోసం భారతదేశంలో 11 అత్యాధునిక కర్మాగారాలను మరియు అంతర్జాతీయంగా 5 యూనిట్లను నిర్వహిస్తోంది మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్,ఈ యూనిట్లలో తయారయ్యే ఆభరణాలు ప్రపంచ స్థాయి హస్తకళా ప్రభావాన్ని ప్రతిబింబించడమే కాకుండా,ఆభరణాల తయారీలో నాణ్యతను నిర్ధారిస్తాయి. చట్టపరమైన సమ్మతి, నాణ్యత హామీ స్థిరత్వం యొక్క అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉంటూ,అద్భుతమైన డిజైన్లను రూపొందించడానికి తాజా సాంకేతిక పరిజ్ఞానం అమర్చబడిన హైదరాబాద్,జైపూర్ మరియు బెంగళూరులోని యూనిట్లు,కీలక ఆవిష్కరణ కేంద్రాలుగా పని చేస్తాయి.ఆభరణాల తయారీతో పాటు, కంపెనీ యొక్క ఉద్యోగుల శ్రేయస్సు, వృత్తిపరమైన ఆరోగ్యం మరియు ఉద్యోగుల భద్రతకు సంబంధించి అధిక ప్రాధాన్యతనిస్తాయి. చేతివృత్తుల వారికి తగిన ప్రాధాన్యం ఇస్తూ, ప్రపంచవ్యాప్తంగా పాటించే ఉత్తమ ఉత్పాదక పద్ధతులతో కూడిన పని వాతావరణాన్ని కల్పిస్తున్నాయి.
"మలబార్ ప్రామిసెస్" ద్వారా కస్టమర్ల సంతృప్తికి, నిబద్ధతకు మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ ప్రసిద్ధి చెందింది,ప్రతి ఆభరణం యొక్క ధరల పట్టికలో వివరణాత్మకంగా వ్యయ విభజనతో కూడిన పారదర్శక ధర, ప్రపంచంలోని అన్ని మలబార్ షోరూమ్‌లలో జీవితకాలం ఉచిత నిర్వహణ సేవలు అందుబాటులో ఉన్నాయి పాత బంగారం వజ్రాలను మార్చుకునే సమయంలో 100% మార్పిడి విలువ అందించబడుతుంది. సంస్థ అందించే అన్ని ఆభరణాలు 100% ఎచ్ యూ ఐ డి ధృవీకరణతో లభిస్తాయి అని నిర్ధారిస్తుంది,సంపూర్ణ పారదర్శకత ప్రామాణికతను పాటిస్తుంది.ప్రతి వజ్రం ధృవీకరించబడి, 28-పాయింట్ల నాణ్యత పరీక్షలకు లోనవుతాయి ప్రతి ఆభరణం కొనుగోలుపై ఒక సంవత్సరం ఉచిత బీమా లభిస్తుంది, పొడిగించబడే కవరేజ్ వారంటీ కోసం వివిధ రకాల ఎంపికలు కూడా ఉన్నాయి.బంగారం సేకరించే సమయంలో అధీకృత ఛానెల్ నుండి బాధ్యతాయుతమైన మూలాల నుండి మాత్రమే సేకరించబడిందని హామీ ఇస్తుంది. సరఫరా వ్యవస్థలో ప్రతి అంశంలో నైతిక పద్ధతులను పాటిస్తుంది. మలబార్ గ్రూప్ యొక్క ప్రపంచ ఉనికి భారతదేశంలోనే కాకుండా,యూఏఈ, ఖతార్,కువైట్, ఒమన్,సౌదీ అరేబియా,బహ్రెయిన్, సింగపూర్,మలేషియా, యూఎస్ఏ,యూకే, కెనడా ఆస్ట్రేలియా దేశాలలో సైతం విస్తరించింది. మలబార్ సంస్థలో 26 దేశాల నుండి 25,000 మందికి పైగా నిపుణులు నియమించబడ్డారు. ఎనిమిది దేశాలలో 14 హోల్‌సేల్ యూనిట్లు, ఐదు దేశాలలో 15 ఆభరణాల తయారీ యూనిట్లు,డిజైన్ స్టూడియోలను కూడా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నిర్వహిస్తోంది మరియు 25కి పైగా ప్రత్యేకమైన బ్రాండ్ల సేకరణలను కలిగి ఉంది,100 దేశాల నుండి 15 మిలియన్లకు పైగా సంతృప్తి చెందిన కస్టమర్లకు సేవలందిస్తోంది.
మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్ట్ ఒక ముఖ్య భూమిక పోషిస్తుంది. పేదలకు పౌష్టికాహారం అందించడం ద్వారా ఆకలిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు పని చేస్తుంది. ప్రస్తుతం, భారతదేశంలో 17 రాష్ట్రాలలోని 81 నగరాల్లో ప్రతిరోజూ 60,000 మందికి ఆహార పొట్లాలని పంపిణీ చేస్తుంది. అంతేకాకుండా,ఆఫ్రికా దేశంలోని జాంబియాలో పాఠశాల పిల్లలకు ప్రతిరోజూ 10,000 ఆహార పొట్లాలను పంపిణీ చేస్తుంది.ఇప్పటి వరకు,మలబార్ గ్రూప్ వివిధ సామాజిక సేవా కార్యకలాపాల నిమిత్తం రూ.286 కోట్లకు పైగా ఖర్చు పెట్టింది. అదనంగా,మలబార్ గ్రూప్ కొనసాగిస్తున్న 'హంగర్ ఫ్రీ వరల్డ్' ప్రాజెక్టులో భాగంగా, దేశవ్యాప్తంగా 581 మైక్రో లెర్నింగ్ సెంటర్లు స్థాపించి,వీధి పిల్లలకు కనీస విద్యను అందించడం,తద్వారా వారు ప్రభుత్వ పాఠశాల విద్యలో కొనసాగేలా చేయడానికి దోహదపడుతున్నారు. ఈ కేంద్రాలలో ఇప్పటి వరకు 25,800 మంది పిల్లలు చేరారు.ఇక్కడ వారు ఒక ఏడాది పాటు ప్రాథమిక విద్యను అభ్యసిస్తారు, తద్వారా వారు తిరిగి అధికారిక పాఠశాలల్లో విద్యాభ్యాసాన్ని ప్రారంభించవచ్చు. ఈ చొరవ ద్వారా ప్రతి బిడ్డ నిర్మాణాత్మక పాఠశాల వాతావరణంలో తమ చదువును కొనసాగించడానికి ఉపయోగపడుతుంది. ఈ పిల్లల విద్యకు మద్దతు ఇవ్వడానికి ప్రతి బిడ్డకు సంవత్సరానికి రూ.10,000 ఖర్చు అవుతుంది.
ఈ చొరవ ద్వారా 10వ తరగతి పూర్తి చేసిన పిల్లలు,వివిధ రాష్ట్రాల్లోని క్యాంపస్‌లలో ఉన్నత చదువులు కొనసాగించడానికి కూడా మద్దతు పొందుతారు,మహిళా సాధికారత పట్ల మలబార్ గ్రూప్ యొక్క నిబద్ధతలో భాగంగా,అదనంగా బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గురించి:
1993లో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, భారతదేశంలో వైవిధ్యభరితమైన వ్యాపార సమ్మేళనాలు కలిగిన ప్రముఖ వ్యాపార సంస్థ మలబార్ గ్రూప్ యొక్క ప్రధాన భాగం. 6.2 బిలియన్ డాలర్ల వార్షిక టర్నోవర్‌తో, ప్రపంచ వ్యాప్తంగా 6వ అతిపెద్ద ఆభరణాల రిటైలర్ గా మలబార్ ప్రఖ్యాతి గాంచింది మరియు డెలాయిట్ లగ్జరీ గూడ్స్ వరల్డ్ ర్యాంకింగ్‌లో 19వ స్థానం కైవసం చేసుకుంది. భారతదేశం,మిడిల్ ఈస్ట్,యూఎస్ఏ, యూకే,కెనడా మరియు ఆస్ట్రేలియా వంటి 13 దేశాలలో 380కి పైగా షోరూములను మలబార్ బ్రాండ్ నిర్వహిస్తోంది. వినియోగదారులు తమకు నచ్చిన ఆభరణాలను తమ ఇళ్ల వద్ద నుండే ఎప్పుడైనా,ఎక్కడైనా హాయిగా, సౌకర్యవంతంగా కొనుగోలు చేయడానికి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ ఆన్ లైన్ స్టోర్ **www.malabargoldanddiamonds.com** వెబ్ సైట్ ను కూడా అందుబాటులో ఉంచింది.పర్యావరణ,సామాజిక పాలన (ఈ ఎస్ జి) సూత్రాల పట్ల మలబార్ గ్రూప్ బలమైన ప్రాథమిక నిబద్ధతను కలిగియున్నది. బాధ్యత స్థిరమైన వ్యాపార సూత్రాలను తమ ప్రధాన వ్యాపారానికి అనుసంధానిస్తూ, ఆరోగ్యం, గృహనిర్మాణం,ఆకలి లేని ప్రపంచం,విద్య, పర్యావరణం మహిళా సాధికారత మొదలగు సామాజిక సేవా కార్యకలాపాల పట్ల మలబార్ గ్రూప్ ముఖ్యంగా దృష్టి సారిస్తోంది.

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

## టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు -తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

**గాజా,మార్చి20ప్రజావినికిడి:**
ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు- స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడించారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు



ఎదుర్కోవాల్సి ఉంటు-ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# ప్రజాప్రతినిధుల సాంస్కృతిక ప్రదర్శన

## ఆకట్టుకున్న రఘురామ దుర్యోధన పాత్ర

### బాలచంద్రుఇ వేషధారణలో మంత్రి కందుల దుర్గేశ్

### చప్పట్లతో అభినందించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్





**విజయవాడ,మార్చి20ప్రజావినికిడి:**
విజయవాడఏ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు గురువారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలను స్వయంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, మంత్రులు నారా లోకేష్, పయ్యావుల కేశవ్, తదితరులు హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బహుమతులను అందజేసారు. దుర్యోధనుడు వేషధారణలో ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ఆకట్టుకున్నారు. ఏమంటివి ఏమంటివి అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామకృష్ణంరాజు ఏకాపాత్రాభినయం చేశారు. రఘురామకృష్ణంరాజు డైలాగ్స్‌కు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి సహా సభ్యులంతా చప్పట్లు కొట్టారు. కేరింతలతో ప్రాంగణం మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిలబడి రఘురామను మంత్రులు , ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అభినందించారు. దానవీరశూర కర్ణ సినిమాలోని ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

**వారిద్దరి వల్లనే వర్గీకరణకు**
**న్యాయం దక్కింది**
**మందకృష్ణ గుండె ధైర్యంతో**
**మాదిగలకు బలం**
**ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్**



**అమరావతి,మార్చి20ప్రజావినికిడి:**
ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.
ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గీకరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో హరీశ్‌కు ఊరట



**హైదరాబాద్ మార్చి20ప్రజావినికిడి:**రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యా పింగ్ కేసులో మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావుకు ఊరట లభించింది. ఆయనపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసును గురువారం హైకోర్టు కొట్టివేసింది. తన ఫోన్ ట్యాపింగ్ చేశారని రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్ రావుతో పాటు టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుపై పంజా గుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీంతో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని హరీశ్‌రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశా రు. దర్యాప్తులో భాగంగా హరీశ్‌రావును అరెస్టు చేయవద్దంటూ గతంలో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఇక ఈ పిటిషన్‌పై ఇరు వైపుల వాదనలు ముగియడంతో హరీశ్‌రావుపై దాఖలైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్ డమ్ ఇచ్చింది. ఝుమ్మందినాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్ లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పొగొట్టు-కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్సాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

# జాక్ నుంచి కిస్ సాంగ్ విడుదల



సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# జాన్వీ కపూర్ కు 'అత్తమ్మాస్ కిచెన్' కిట్ అందించిన ఉపాసన

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అర్ధాంగి ఉపాసన, ఆమె అత్తగారు సురేఖ కొణిదెల జాయింట్ గా అత్తమ్మాస్ కిచెన్ పేరిట తెలుగు ఆహార ఉత్పత్తుల బిజినెస్ ప్రారంభించడం తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్... బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్సీ16పేరిట ఓ స్పోర్ట్స్ ఓరియెంటెడ్ మూవీ చేస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్. ఈ చిత్రం షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చిన జాన్వీకి అత్తమ్మాస్ కిచెన్ నుంచి ఓ కిట్ బాక్స్ అందింది. ఈ బాక్స్ ను ఉపాసన స్వయంగా అందించడం విశేషం. రామ్ చరణ్, జాన్వీ, ఉపాసన ఆర్డర్ బుక్ చేస్తే... ఇవాళ డెలివరీ ఇచ్చినట్టు అత్తమ్మాస్ కిచెన్ ఇన్ స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. ఇంతకీ ఆర్సీ 16 సెట్స్ పై ఏం వండబోతున్నారు?... వేచి చూడండి! అంటూ ఆ పోస్టులో పేర్కొన్నారు



# 'చీకటి గ్రహాల ఎంపురాన్'గా మోహన్‌లాల్

మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు.




రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తనెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

# సీనియర్ హీరోని ఫాలో అవుతున్న నితిన్



ఈ రోజుల్లో సినిమా ఆడియన్స్ వరకు వెళ్లాలంటే ప్రమోషన్స్ చాలా కీలకంగా మారాయి. అయితే ఏదో టీమ్ మొత్తం కలిసి ఒక ఇంటర్వ్యూ చేసి యూట్యూబ్ లో రిలీజ్ చేస్తే ఇప్పుడు ప్రేక్షకులు చూడటం లేదు. సినిమా లానే ప్రమోషన్స్ కూడ కొత్తగా ఉండాలనుకుంటున్నారు.

దీంతో సినిమాను ప్రమోట్ చేయడం చిత్ర యూనిట్ కు పెద్ద సవాలుగా మారింది.సినిమాపై బజ్ ను పెంచడం దగ్గర నుంచి అందరూ మూవీ గురించి మాట్లాడుకుని ఆడియన్స్ ను థియేటర్ల వరకు రప్పించేవి ప్రమోషన్సే. బాక్సాఫీస్ ఓపెనింగ్స్ విషయంలో కూడా ప్రమోషన్స్ కీలక పాత్ర పోషిస్తుండటంతో చిన్న సినిమా నుంచి పెద్ద సినిమా వరకు ప్రతీ ఒక్కరూ తమ మూవీ ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొంటూ సినిమాను ప్రమోట్ చేస్తున్నారు.సినీ ఇండస్ట్రీలో 40 ఏళ్లుగా అగ్ర హీరోగా కొనసాగుతున్న వెంకటేష్ సైతం రీసెంట్ గా తన సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్స్ లో చురుగ్గా పాల్గొని ప్రమోషన్స్ అనేవి సినిమా సక్సెస్ పై ఎలాంటి ఇంపాక్ట్ చూపుతాయో తెలియచేశారు. కేవలం ప్రమోషన్స్ వల్లే సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ నుంచి భారీ బ్లాక్ బస్టర్ అయిందని చెప్పొచ్చు.ఇప్పుడు వెంకటేష్ ను చూసి టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ కూడా అదే దారిలో వెళ్తున్నాడు. రియల్ లైఫ్ లో చాలా రిజర్వ్ గా ఉండే నితిన్ తన తాజా చిత్రం రాబిన్‌హుడ్ ప్రమోషన్స్ కోసం తెగ కష్టపడుతున్నాడు. ఎప్పుడూ లేదని కాలేజ్ టూర్లు, మాల్స్ కు వెళ్లడం, వివిధ ఈవెంట్స్ కు వెళ్లడం, ఆఖరికి స్టేజ్ పై డ్యాన్సులు కూడా చేస్తున్నాడు.వెంకటేష్ లానే చిత్ర యూనిట్ తో కలిసి నితిన్ ఫన్నీ ఇంటర్వ్యూలు, పాడ్ కాస్ట్‌లు చేస్తూ ప్రమోషన్స్ ద్వారా కూడా మంచి ఫన్ అందిస్తున్నాడు. మరి వెంకీ దారిలో వెళ్తున్న నితిన్ కు, ఆయన లానే ఆ స్థాయి సక్సెస్ దక్కుతుందా లేదా అనేది తెలియాలంటే రాబిన్ హుడ్ రిలీజ్ వరకు ఆగాల్సిందే. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన రాబిన్ హుడ్ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా నటించగా మార్చి 27న మూవీ ప్రేక్షకుల ముందుకొస్తుంది.

# తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే :దీపిక

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613